# నేడే దీక్షా దివస్.. తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు : తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్, నవంబర్ 28: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం రావాలి.. తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి దీక్షా దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి బైక్‌లపై ర్యాలీగా బసవ తారకం హాస్పిటల్ సర్కిల్ వరకు చేరుకుంటారని, అక్కడి నుండి పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, కేసీఆర్ ఉద్యమ నేపథ్యాన్ని వివరించేలా ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం సభ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# మందుబాబులకు జైలు శిక్ష.. హడలెత్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

కరీంనగర్, నవంబర్ 28: మందుబాబులపై కొరడా ఝులిపిస్తున్నారు. ప్రతినిత్యం పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు బ్రీత్ అనలైజర్ల ద్వారా తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మందుబాబులను అదుపులోకి తీసుకుంటున్నారు. న్యాయమూర్తి మంజుల ఎదుట హాజరు పరుస్తుండగా జరిమానాలతో పాటు జైలు శిక్ష, సామాజిక సేవలో భాగంగా క్లీనింగ్ పనులు ట్రాఫిక్ నిధులు శిక్షగా విధిస్తున్నారు. తాజాగా గురువారం 14 మంది మందుబాబులను ట్రాఫిక్ పోలీసులు న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా 11,400 రూపాయల జరిమానా విధించడంతోపాటు ముగ్గురికి జైలు శిక్ష ఖరారు చేశారు.

సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన ఈరెల్లి సతీష్ కు 3 రోజులు, మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన మొగుళ్ల సంతోష్ కు 2 రోజులు, పెద్దపల్లి పట్టణం ఉదయ్ నగర్ కు చెందిన ఎలుకపల్లి సతీష్ కు 2 రోజుల శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రతినిత్యం తనిఖీలు నిర్వహిస్తామని మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ హెచ్చరించారు.

# సిసిఐ ద్వారా పత్తికి మంచి గిట్టుబాటు ధర

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

హన్మకొండ, నవంబర్ 28: (నేటినిజం ప్రతినిధి)పత్తి రైతులకు



కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డి పల్లి పరిధిలోని శ్రీ హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వ్యవసాయ మార్కెట్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు ప్రక్రియను చేపట్టగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలుకు వచ్చిన, రానున్న పత్తి గురించిన వివరాలతో పాటు క్వింటాకు సీసీఐ అందిస్తున్న ధర, రైతుల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారని, అమ్మిన పత్తికి ఏ విధంగా డబ్బులను చెల్లిస్తున్నారని, పత్తిలో తేమశాతం గురించిన వివరాలను సీసీఐతో పాటు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పత్తి రైతుల వివరాలను నమోదు చేస్తున్న సీసీఐ డేటాను కలెక్టర్ పరిశీలించారు. మిల్లు ఆవరణలో ఉన్న పత్తితోపాటు కొనుగోలు అనంతరం తయారుచేసిన బేళ్లను కలెక్టర్ పరిశీలించారు. పలువురు పత్తి రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలుకు సంబంధించి నాలుగు జిన్నింగ్ మిల్లులున్నాయన్నారు. వాటిలో హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ ఒకటని తెలిపారు. ఈ మిల్లు ద్వారా దాదాపు 665 మంది పత్తి రైతులు 12 వేల క్వింటాల పత్తిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 24 వేల క్వింటాల పత్తిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. పత్తి విక్రయించిన రైతులకు సీసీఐ ద్వారా దాదాపు రూ. 20 కోట్లను అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మిగతా పత్తి రైతులు పండించిన తమ పత్తిని విక్రయించేందుకు తీసుకురావాలని, ప్రైవేటు కంటే సీసీఐ మంచి గిట్టుబాటు ధరను పత్తికి ఇస్తుందన్నారు. రైతులు సీసీఐ ద్వారా పత్తిని విక్రయించుకొని పేమెంట్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, సీసీఐ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# గ్రేటర్‌లో మోడల్ మార్కెట్లను ఇతర అవసరాల పేరిట ప్రైవేట్ పరం

**-ఒక్కొక్కటీగా సీఎస్ఆర్ కింద అప్పగిస్తున్న బల్దియా**
**-లక్ష్యాలను మరిచి ఇతర అవసరాల పేరిట భవనాల ప్రైవేట్ పరం**
**-మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం**
**-పలు నిర్ణయాలకు ఆమోదం**

హైదరాబాద్, నవంబర్ 28:గ్రేటర్‌లో మోడల్ మార్కెట్లను ఇతర అవసరాల పేరిట ప్రైవేట్ పరం చేసే పనిలో ఉన్నారు. వాస్తవంగా అందుబాటులోకి వచ్చిన చోట స్థానికులకు సూపర్‌మార్కెట్లలా




ఈ మోడల్ మార్కెట్లు ఉపయోగపడాలి. కానీ మోడల్ భవనాలను ఏకంగా సీఎస్ఆర్ కింద ఫౌండేషన్లకు అప్పగిస్తున్నారు. ఇప్పటికే సీఎస్ఆర్ కింద డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్, బయోలాజికల్ ఈ లిమిటెడ్‌కు మోడల్ మార్కెట్ భవనాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఏడాది పాటు అప్పగించారు.

స్కిల్లింగ్ అండ్ లివ్లీహుడ్ ప్రోగ్రాం కింద స్లమ్స్‌లోని పేద మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఆయా అంశాల్లో తగిన శిక్షణతో నైపుణ్యం కల్పించడంతో పాటు వారికి ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు లభించేలా, ఉపాధి పొందేలా సహకరిస్తామని సదరు ఫౌండేషన్ జీహెచ్ఎంసీకి తెలియజేసింది.

తాజాగా ఖైరతాబాద్ జోన్ మెహిదీపట్నం సర్కిల్ మల్లేపల్లి మోడల్ మార్కెట్ బిల్డింగ్‌ను సీఎస్ఆర్ కింద లైట్‌హౌస్ కమ్యూనిటీ ఫౌండేషన్ సొంత నిధులతో సెంటర్ ఫర్ స్కిల్లింగ్ అండ్ లవ్లీ హుడ్ ప్రోగ్రాం ద్వారా శిక్షణ నిర్వహించుకునేందుకు ఒక సంవత్సర కాలం పాటు మార్కెట్‌ను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎంవోయూ చేసుకునేందుకు బుధవారం స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన 6వ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు.

# ధ్వజారోహణంతో పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


తిరుపతి, నవంబర్ 28: తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చనను నిర్వహించారు. నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనాన్ని నిర్వహించారు.

అనంతరం బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. టీటీడీ ఈవో జె. శ్యామల రావు దంపతులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, పాంచరాత్ర ఆగమ సలహాదారు మణికంఠ స్వామి, కంకణ భట్టార్ శ్రీనివాసాచార్యులు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

**ప్రతి భక్తుడికి దర్శనం కల్పిస్తాం : టీటీడీ ఈవో**

ఈవో జె. శ్యామల రావు మాట్లాడుతూ మాడ వీధుల్లో ఉండే ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామని, అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గజ వాహన సేవ, పంచమి తీర్థంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని, ఇందుకు అవసరమైన భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలు



ఖమ్మం, నవంబర్ 28 (నేటినిజం ప్రతినిధి) :జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించనైనది. ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శ్రేణులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.

ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ...పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిలోద్ధరణకు కృషి సల్పిన మహనీయుడని1873లో సెప్టెంబర్ 24న పూలే అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి “సత్యశోధక్ సమాజ్” (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసి ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు చేరవచ్చని, లాంగ్రేజ్ లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక వ్యక్తిగా పరిగణించబడ్డారని వారు, వారి భార్య సావిత్రీబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని, వారు మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి గాంచి విద్య యొక్క విస్వీకరణను సమర్ధించిన మొదటి సంస్కర్త అని కొనియాడి మనం అందరం వారు చూపిన సేవా బాటలో పాయనిచాలని అదే మనం వారికిచ్చే నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, మలీదు వేంకటేశ్వర్లు, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, బోజెడ్ల సతీష్, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కమతం రామక్రిష్ణ, మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, చల్లా ప్రతిభారెడ్డి, నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సంపటం నరసింహారావు, నగర కాంగ్రెస్ నాయకులు వసిం భాయ్, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు ఫజల్, మహమూద్, రజి భాయ్, గడ్డం వెంకటయ్య, నకారపు వేంకటేశ్వర రావు, రమణ, భూక్యా సురేష్ నాయక్, రాకేష్, వీరయ్య గౌడ్, మున్నా, ముజాహిద్దీన్, జయప్రకాష్ నాయుడు, యశ్వంత్, లక్ష్మి, చంద్రిక తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్, వెల్లింగ్టన్ స్టూడెంట్ ఆఫీసర్లకు చిరునామా




న్యూఢిల్లీ, నవంబర్ 28:భారత రాష్ట్రపతి, శ్రీమతి. ద్రౌపది ముర్ము ఈరోజు (నవంబర్ 28, 2024) తమిళనాడులోని వెల్లింగ్టన్‌లోని డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ విద్యార్థి అధికారులు మరియు ఫ్యాకల్టీని ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, భారతదేశం మరియు స్నేహపూర్వక విదేశీ దేశాల సాయుధ దళాల సంభావ్య నాయకులకు మరియు ఎంపిక చేసిన పౌర అధికారులకు శిక్షణ మరియు అవగాహన కల్పించడంలో డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కళాశాల ప్రశంసనీయమైన సహకారాన్ని అందించిందని అన్నారు. గత ఏడు దశాబ్దాలుగా, మధ్య స్థాయి అధికారులను వృత్తిపరంగా తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషించింది. ఇది మిశ్రమ బహుళ-సేవ మరియు బహుళ-జాతీయ విద్యార్థి అధికారుల సమూహం మరియు వృత్తిపరంగా సుసంపన్నమైన అధ్యాపక బృందాన్ని కలిగి ఉన్న ఏకైక ప్రత్యేకతను కలిగి ఉంది.

భారత సాయుధ బలగాలను అందరూ గౌరవిస్తారని రాష్ట్రపతి అన్నారు. మన దేశం యొక్క సరిహద్దులు మరియు ప్రాదేశిక సమగ్రతను కాపాడటంలో వారు ముందంజలో ఉన్నారు. మన జాతీయ ప్రయోజనాలను నిరంతరం పరిరక్షిస్తున్నందుకు మన రక్షణ దళాలను చూసి దేశం గర్విస్తోంది. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తితో ఎల్లవేళలా సేవలందిస్తున్న మన రక్షణ సిబ్బంది ప్రశంసలకు అర్హులు.

ప్రస్తుతం మూడు సర్వీసుల్లో వివిధ విభాగాలకు మహిళా అధికారులు నాయకత్వం వహిస్తున్నందుకు రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో మహిళల శక్తి మరియు పాత్ర పెరుగుతున్నందున అందరికి, ముఖ్యంగా యువతులకు ప్రోత్సాహం మరియు స్ఫూర్తిదాయకమని ఆమె అన్నారు. మరింత ఎక్కువ మంది మహిళలు సాయుధ దళాలలో చేరడం పట్ల ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది, అక్కడ వారు అసాధారణమైన సామర్థ్యాలను ప్రదర్శించగలరు మరియు నిర్దేశించని భూభాగాల్లో కొత్త పుంతలు తొక్కగలరు.

భారతదేశం ఎదుగుతోందని, రక్షణ సహా వివిధ రంగాల్లో మన వృద్ధిని ప్రపంచం గుర్తిస్తోందని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ బలగాలను సిద్ధంగా ఉంచేందుకు భారతదేశం స్వదేశీ?కరణ మరియు స్వావలంబన దిశగా అడుగులు వేస్తోంది. మన దేశం ప్రధాన రక్షణ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది మరియు నమ్మకమైన రక్షణ భాగస్వామిగా మరియు పెద్ద రక్షణ ఎగుమతిదారుగా మారే దిశగా ముందుకు సాగుతోంది.

వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయ వాతావరణంలో, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి మనం బాగా సంసిద్ధంగా ఉండాలని రాష్ట్రపతి అన్నారు. మనం మన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడమే కాకుండా సైబర్ వార్‌ఫేర్ మరియు టెర్రరిజం వంటి కొత్త జాతీయ భద్రతా సవాళ్లకు కూడా సిద్ధం కావాలి. వాతావరణ మార్పుల సమన్య కొత్త కోణాలను పొందుతోంది, వీటిని అర్థం చేసుకోవాలి మరియు నిర్వహించాలి. ఇంటెన్సివ్ రీసెర్చ్ ఆధారంగా అప్‌డేట్ చేయబడిన పరిజ్ఞానం మరియు అత్యాధునిక సాంకేతికతలను వర్తింపజేయడం అవసరం. ఈ కోర్సు విద్యార్థి అధికారులందరినీ ఉన్నత బాధ్యతలకు సిద్ధం చేస్తుందని మరియు సంక్లిష్టమైన పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోగల వ్యూహకర్తలుగా ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే : వైఎస్ జగన్

అమరావతి, నవంబర్ 28: బడుగు, బలహీన వర్గాలకు, ముఖ్యంగా మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించిన గొప్ప సంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే అని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం తాడేపల్లి నివాసంలో జ్యోతిరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఫూలే బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహానీయుడని ట్విట్టర్ ద్వారా కొనియాడారు. ప్రజలను చైతన్యపరిచేందుకు విద్య సరైన ఆయుధంగా భావించి విద్యకు దూరంగా ఉన్న వారిని చేరదీసి వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గొప్ప వ్యక్తని అన్నారు.

ఆయన ప్రారంభించిన సేవా కార్యక్రమాలు అప్పట్లో ఎందరికో స్ఫూర్తినిచ్చాయని , ఫలితంగా విద్యా సమాన హక్కు దేశంలో కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జోగి రమేష్, విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యున్నత ప్రమాణాల అనుగుణతను ప్రదర్శించడం మాత్రమే మేము ఒప్పిస్తాము

న్యూఢిల్లీ, నవంబర్ 28:రాజ్యసభలో ఈరోజు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో చైర్మన్ శ్రీ జగదీప్ ధన్‌ఖర్ సభ్యులు క్రమశిక్షణ మరియు మర్యాదకు కట్టుబడి ఉండాలని కోరారు. పార్లమెంటరీ విధివిధానాల నియమాలను పాటించాలని వారిని వేడుకుంటూ, గౌరవనీయులైన సభ్యులకు, నిన్న ఒక చారిత్రాత్మక మైలురాయిని గుర్తించామని చెప్పారు - మన రాజ్యాంగం 100 ఏళ్లు పూర్తి కావడానికి ముందు చివరి పావు శతాబ్దం ప్రారంభం.

జాతీయవాద స్ఫూర్తితో మార్గనిర్దేశం చేయబడిన మా పెద్దల సభకు ఇది ఒక క్షణం, 1.4 బిలియన్ల ప్రజలకు ఆశతో కూడిన శక్తివంతమైన సందేశాన్ని పంపడానికి, వారి కలలు మరియు ఆకాంక్షలకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, వికసిత భారత్‌ఏ2047 వైపు మా ప్రయాణాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఇది తీవ్ర ఆందోళనతో ఉంది, ఈ చారిత్రాత్మక అవకాశాన్ని మేము కోల్పోయాము. ఉత్పాదక సంభాషణ, నిర్మాణాత్మక నిశ్చితార్థం, మన ప్రజల సామూహిక ఆకాంక్షలను ప్రతిధ్వనించే చోట. వారి అంచనాలను అందుకోలేకపోయాం.

పార్లమెంటరీ అంతరాయం నివారణ కాదు, ఇది ఒక వ్యాధి. అది మన పునాదిని బలహీనపరుస్తుంది. ఇది పార్లమెంటును అసంబద్ధం చేస్తుంది. మన ఔచిత్యాన్ని మనం కొనసాగించాలి. మేము ఈ రకమైన ప్రవర్తనలో నిమగ్నమైనప్పుడు, మేము రాజ్యాంగ శాసనం నుండి తప్పుకుంటాము. మా విధులకు వెన్ను చూపుతాం. ప్రజల ఆశలు మరియు ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించడం కోసం పార్లమెంటు తన రాజ్యాంగ బాధ్యత నుండి తప్పుకుంటే, జాతీయవాదాన్ని, మరింత ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడం మన కర్తవ్యం. అర్థవంతమైన సంభాషణ స్ఫూర్తిని స్వీకరించాలని నేను మీ అందరినీ కోరుతున్నాను. సాంప్రదాయ ఆలోచనాత్మక చర్చకు తిరిగి వెళ్దాం.

ఈ రోజు రాజ్యసభలో గౌరవనీయ సభ్యుడు శ్రీ జైరాం రమేష్ అడిగిన ప్రశ్నకు చైర్మన్ ఆర్ఎస్ ఇలా సమాధానమిచ్చారు: నా ప్రియమైన స్నేహితుడు జైరాం రమేష్ నుండి ఒక మంచి ప్రశ్న వెలువడుతోంది. అతను చెప్పాడు, మేము కుర్చీని ఎలా ఒప్పిస్తాము? ఇది మంచి ప్రశ్న. అందువల్ల, నేను దానికి సమాధానం చెప్పాలనుకుంటున్నాను.

# జలాంతర్గామి నుంచి కె-4 బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిన భారత్



న్యూఢిల్లీ నవంబర్ 28 (ఎక్స్‌ప్రెస్ న్యూస్ );: భారత్ కు చెందిన వ్యూహాత్మక అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ ద్వారా కె4 బాలిస్టిక్ క్షిపణి పరీక్ష జరిగింది. విశాఖ తీరంలో భారత నౌకా దళం దీనిని నిర్వహించింది. అరిఘాగ్ నుంచి కె4 క్షిపణిని పరీక్షించడం ఇదే మొదటి సారి. 3500 కిమీ. దూరంలోని లక్ష్యాలను ఛేదించేలా నిర్వహించిన ఈ ప్రయోగం ఫలితాలను విశ్లేషిస్తున్నారు.ఐఎన్ఎస్ అరిహంత్ మాదిరిగానే అరిఘాత్ నిర్మాణాన్ని కూడా తూర్పు నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకల స్థావరం అయిన విశాఖపట్నం నేవల్ డాక్ యార్డ్ లోని ‘నౌకా నిర్మాణ కేంద్రం’ లో 2011 డిసెంబర్ లో చేపట్టారు. నిర్మాణం తర్వాత 2017 నవంబర్ 19న జలప్రవేశం చేయించారు. తర్వాత అంతర్గత పరికరాలు బిగించారు. ఆధునిక సాంకేతిక రాడార్ వ్యవస్థను అమర్చారు. ప్రపంచవ్యాప్తంగా బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించగల జలాంతర్గాములు ఉన్న దేశాల్లో భారత్ ఆరోది. అమెరికా, రష్యా, యూకె, ఫ్రాన్స్, చైనా వంటివి ఇతర దేశాలు. చైనాను దృష్టిలో పెట్టుకుని భారత్ 3500 కిమీ. దూరంలోని లక్ష్యాలను ఛేదించగల క్షిపణులను రూపొందించింది.

# ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు.. కలెక్టర్ డా.లక్ష్మిశ

అమరావతి, నవంబర్ 28:: వైకల్యమనేది మనిషికే కానీ మనస్సుకు కాదని, విభిన్న ప్రతిభావంతుల ప్రతిభ ముందు వైకల్యం చిన్నబోతుందని, క్రీడల్లో రాణించడం ద్వారా విభిన్న ప్రతిభావంతులు సకలాంగులకు ధీటుగా సత్తాను చాటాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మిశ అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలలను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మిశ ప్రారంభించి క్రీడాకారులను ఉత్సహపరిచారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైకల్యమనేది మనిషికే కానీ మనస్సుకు కాదన్నారు. సహజంగా సకలాంగులకంటే విభిన్న ప్రతిభావంతుల్లో మానసిక స్థితి ఎంతో దృడంగా ఉంటుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన తోడ్పాటును అందిస్తే ఎటువంటి విజయాలనైనా సాధించగలుగుతారన్నారు. ప్రతిభావంతుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంతో పాటు మానసిక స్థైర్యాన్ని నింపేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. వైకల్యాన్ని గురించి ఆలోచించక క్రీడాలలో రాణించడం ద్వారా విభిన్న ప్రతిభావంతుడు ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలని కలెక్టర్ కోరారు.

పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేయతగా భావించాలన్నారు. సమాజంలో అన్ని రంగాలలో రాణించేలా విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సకలాంగులతో సమానంగా విభిన్న ప్రతిభా వంతులు జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా ప్రతి ఒక్కరు సహకరించేల ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందిపుచ్చుకుని రాణించడం ద్వారా మనోధైర్యాన్ని పెంచుకోవాలన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర అంతర్జాతీయ స్థాయిలోనూ విజేతలుగా నిలిచేలా అధికారులు విభిన్నప్రతిభావంతులను ప్రోత్సహించాలని డా.జి. లక్ష్మిశ తెలిపారు.

